తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
18 డిసెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

- జిల్లాలో బుధవారం జరిగిన మూడో విడత మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్
- నాలుగు మండలాల్లో 86.45 శాతం పోలింగ్ నమోదు
- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 17 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ హనుమకొండ జిల్లాలోని నాలుగు మండలాల్లో బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. జిల్లాలో మూడో విడత ఎన్నికలలో భాగంగా ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగిందని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో పోలింగ్ శాతం 86.45 నమోదైయ్యింది. ఆయా మండలాల పరిధిలో ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటవరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోలైన ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను ఎన్నికల అధికారులు మొదలుపెట్టారు. వార్డులు, సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు.

### మండలాల వారీగా పోలైన ఓట్లు

ఆత్మకూర్ మండలంలో 24844 ఓట్లు పోల్ కాగా 87.43 పోలింగ్ శాతం నమోదయ్యింది. దామెర మండలంలో 19602 ఓట్లు పోల్ కాగా 89.58 పోలింగ్ శాతం, నడికూడ మండలంలో 23362 ఓట్లు పోల్ కాగా 85 పోలింగ్ శాతం, శాయంపేట మండలంలో 28436 ఓట్లు పోల్ కాగా 84.74 పోలింగ్ శాతం నమోదయింది. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 96244 ఓట్లు పోల్ కాగా 86.45 పోలింగ్ శాతం నమోదైయ్యింది.

### మూడు విడతలు ఎన్నికలు ప్రశాంతం

గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించగా జిల్లాలో మూడు దశలు ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మొదటి విడత ఎన్నికలు ఈ నెల 11వ తేదీన, 14న రెండో విడత ఎన్నికలు జరిగాయి. గ్రామపంచాయతీలకు మూడో విడత ఎన్నికలు బుధవారం (17వ తేదీన )జిల్లాలోని నాలుగు మండలాల్లో ప్రశాంతంగా ముగిశాయి. హనుమకొండ జిల్లాలో తొలి విడత లో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగగా, రెండో విడతలో ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో జిల్లాలోని ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాలకు సంబంధించిన గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు విడతల్లో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి.

# ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

- సమస్యాత్మక గ్రామాల్లో సజావుగా నిర్వహణ..
- జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మూడవ విడత పోలింగ్ ..



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 17(జనం సాక్షి):** జిల్లాలో మూడవ విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ నేపథ్యంలో బుధవారం వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం నర్సంపేట మండలం: లక్నేపల్లి ఇటుకాలపల్లి, పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలం: ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలం: ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాడ్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలం: రెడ్లవాడ, ఆలంఖానిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన హరిత ( గ్రీన్) పోలింగ్ కేంద్రాలతో పాటు పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సిబ్బంది డ్యూటీల అమలు, పోలింగ్ సాగుతున్న విధానం, భద్రతా చర్యలు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. సమర్థవంతమైన పోలింగ్ నిర్వహణకు సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. పోలింగ్ ప్రక్రియలో ఏ విధమైన నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని, ప్రతి ఓటరికి సౌకర్యవంతమైన, అంతరాయం లేని వాతావరణం కల్పించడం సిబ్బందిపై నున్న ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, పారదర్శకత, నిబంధనల ఖచ్చితమైన అమలు అత్యంత ఔచిత్యం కలదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఓటింగ్ శాతం పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఎన్నికల సూచనల మేరకు జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపం చాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొదటి, రెండవ విడతలలో హరిత పోలింగ్ కేంద్రాలలో మిగతా పోలింగ్ కేంద్రాల కంటే సుమారు 3 శాతం పోలింగ్ మిగతా 6లో..

# ములుగులో మూడో విడత ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 17(జనంసాక్షి) :** ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. వాజేడులో విపరీతమైన మంచు కురుస్తున్నప్పటికీ చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. వెంకటాపురం, కన్నాయిగూడెం, వాజేడు మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 46 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 01 స్థానం ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 45 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 408 వార్డు స్థానాలకు గాను 79 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 329 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మూడు మండలాల వ్యాప్తంగా 53,918 ఓటర్లు ఉండగా వారిలో 45,228 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మూడవ విడతలో 83.88 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు.

మొదటి విడత ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 11వ తేదీన గోవిందరావుపేట, తాడ్వాయి ఏటూరునాగారం మూడు మండలాలలోని 39 సర్పంచ్ స్థానాలకు, 287 వార్డు మెంబర్స్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించామని, మూడు మండలాల వ్యాప్తంగా 60,361 ఓటర్లు ఉండగా వారిలో 47,472 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మొదటి విడతలో 78.65 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని వివరించారు. రెండవ విడత ఎన్నికలలో భాగంగా డిసెంబర్ 14వ తేదీ న ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి మూడు మండలాలలోని 37 సర్పంచ్ స్థానాలకు, 315 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించామని మూడు మండలాల వ్యాప్తంగా మొత్తం 54,949 ఓటర్లు ఉండగా వారిలో 45,565 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రెండవ విడతలో 82.93 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1306 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఓటు హక్కు పై అవగాహన కల్పించి, వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన మిగతా 6లో..

# హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తయ్యేదెన్నోడో?

- మోరంచవాగులో రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక, భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామాల మధ్య గల మోరంచవాగులో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తయ్యేదెన్నోడో..? అని రెండు మండలాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. రెండు మండ లాల సరిహద్దులో గల మోరంచ వాగులో హైలెవల్ వంతెన నిర్మాణానికి గాను సుమారు మూడేళ్లక్రితం నిధులు మంజూరు కాగా పనులు కూడా ప్రారంభమయ్యాయి. మొదట్లో పనులు చురుకుగా సాగాయి. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తవుతాయని ఎదురుచూస్తున్న క్రమంలో గత ఏడాది క్రితం పనులకు బ్రేక్ పడింది.

వార్త మెయిన్ 3లో

# వృద్ధ ఓటర్లకు సేవలు బాగున్నాయి



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 17 (జనం సాక్షి)**వరంగల్ జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం నిర్వహించిన పలు పోలింగ్ కేంద్రాల వద్ద సంబంధిత సహాయక సిబ్బంది సేవలు బాగున్నాయి. ప్రధానంగా ఓటింగ్కు వచ్చినటువంటి వృద్ధులు వికలాంగులు చేతకాని వాళ్లకు అక్కడ ఏర్పాటు చేసినటువంటి వీల్ చేర్ల ద్వారా పోలింగ్ బూతుల్లోకి తీసుకెళ్లి వారిని క్షేమంగా ఓటు వేయించి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ, ఖానాపురం మండలాల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల వద్ద వృద్ధులను వీల్ చైర్ల ద్వారా తీసుకొచ్చి చేతుల ద్వారా ఎత్తుకొని పోలింగ్ బూతుల లోపలికి ఎత్తుకెళ్లి క్షేమంగా ఓటు వేయించి తిరిగి తీసుకొచ్చినటువంటి పరిస్థితి కనిపించింది. పోలింగ్ బూతుల వద్ద సంబంధిత సేవకులు నిరంతరం అప్రమత్తంగా ఉండటమే కాకుండా ఎవరికి ఎలాంటి సేవలు కావాలన్న వారు దగ్గరుండి మరి సేవలందించారు. దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద ఇలాంటి పరిస్థితి కనిపించింది.

# గుజరాత్ నుంచి వచ్చి స్వగ్రామంలో తొలిసారి ఓటేసిన యువకుడు



**చెన్నారావుపేట, డిసెంబర్ 17(జనం సాక్షి):** పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన వేముల పల్లి మోహిత్ శ్రీరామ్ అనే యువకుడు గుజరాత్ నుంచి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. గుజరాత్ రాష్ట్రం వడోదర పట్టణంలోని పారుల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న మోహిత్ శ్రీరామ్ కు తన స్వగ్రామం పాత ముగ్దుంపురంలో ఓటు హక్కు ఉంది. ఆ ఓటు హక్కు కూడా ఇటీవలే వచ్చింది. మొదటిసారి ఓటు హక్కును ఎలాగైనా వినియోగించుకోవాలనే సంకల్పంతో రెండు రోజుల క్రితం గుజరాత్ నుంచి బయలుదేరి స్వగ్రామానికి చేరుకున్నాడు. బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసి తన సామాజిక బాధ్యతను నెరవేర్చుకున్నాడు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉన్నదని మోహిత్ శ్రీరామ్ అన్నారు. తమ గ్రామంలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరిగాయని ననుమాస కర్ణాకర్ అనే అభ్యర్థి గ్రామంలో ఉన్న సమస్యలన్నింటిని బాండ్ పేపర్ పై రాసి బొడ్రాయి వద్ద ప్రమాణం చేసి గ్రామస్తులకు హామీ ఇచ్చి ఓట్లు అడిగిన విధానం తనకు బాగా నచ్చిందని అన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ



**చెన్నారావుపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి):** నర్సంపేట లోని కేర్ హాస్పిటల్ అధినేత, నర్సంపేట గౌడ వెల్ఫేర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి ఊడుగుల శ్రీనివాస్ గౌడ్ తండ్రి ఊడుగుల నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులయ్యారు.విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహం చెన్నారావుపేట మండలఅని ఉప్పరపల్లి లో నర్సయ్య గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సయ్య గౌడ్ కుమారులు, కుటుంబ సభ్యులు ఊడుగుల ఐలయ్య గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్ లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, మోకుదెబ్బ చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, పోశాల రమేష్ గౌడ్, ఊడుగుల రాజు గౌడ్, రంగు కుమారస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు సృష్టించిన అమ్మాపురం వార్డు సభ్యుడు



**తొర్రూరు, డిసెంబర్ 17 (జనం సాక్షి ):** ఇటీవల జరిగిన రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన 7వ వార్డు అభ్యర్థి కిన్నెర నరసింహ 325 ఓట్లకు గాను 256 ఓట్లు సాధించి మండలంలోనే రికార్డు సృష్టించాడు. ఆయన సాధించిన విజయం పట్ల గ్రామస్తులు సంబరాలు జరుపు కున్నారు.

# 42 కోట్ల రూపాయలతో టెండర్ అయిన పనులు కొనసాగించాలి



**నర్సంపేట డిసెంబర్ 17 (జనం సాక్షి)**నర్సంపేట పట్టణానికి చెందిన టెండర్ అయినా పనులు కొనసాగించాలని. టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ గౌడ్ బుధవారం కోరారు ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి తెచ్చిన 42 కోట్ల రూపాయలతో టెండర్ అయినా పనులను కొనసాగించాలంటూ మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేసిన ఆయన పేర్కొన్నారు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి..గత మాజీ శాసనసభ్యులు పట్టణ అభివృద్ధికై టి యు ఎఫ్ డి ఐ సి ఓ నుండి జీవో ఈ 1/0//2018-19..తేదీ 02-08-2019 న 42 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని.. వారు పేర్కొన్నారుఆనాడే నర్సంపేట పట్టణ అభివృద్ధికి 40 రకాల పనులను గుర్తించి కౌన్సిల్ ఆమోదం తెలిపి..టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి..గుర్తించిన పనులు ప్రారంభమై.పనులు పురోగతిలో ఉన్నాయని తెలియజేశారు కానీ గత 2 సంవత్సరాల నుండి పనులు నిలుపు దల చేశారని.. కావున ఆగిపోయిన పనులను పునరుద్ధరించి నర్సంపేట పట్టణ అభివృద్ధి కొనసాగించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో గోనే యువరాజ్, పట్టణ ఉపాధ్య క్షులు మండల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, ఎండి పాషా ,శివరాత్రి స్వామి,గద్దె చంద్రమౌళి,పెండం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు పైసా ప్రవీణ్, సంపంగి సాలయ్య, సంకినేని హనుమంత రావు,బైరి నాగరాజు,అలకుంట మురళి, సారం గం, నల్ల మనోహర్ రెడ్డి విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్‌గా గుమ్మడి సోమయ్య



**మంగపేట డిసెంబర్ 17(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గా గుమ్మడి సోమయ్య ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియామకం చేసినట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఆయన ఒక సాధారణ కార్యకర్త గా తన ప్రస్థానం మొదలు పెట్టి ఆయన 2001 సం"లో మంగపేట మండల జడ్పిటిసిగా గెలుపొందారు. అనంతరం 5 సంవత్సరాల పదవి కాలం పూర్తవగా 2006 సంవత్సరంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కమలాపురం గ్రామ సర్పంచి గా ఎన్నికయ్యారు. ఎన్నిక నాటి నుండి 2011 సం" వరకు కమలాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. నాటి నుండి నేటి వరకు మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లో మంచి పేరును పొందారు. పార్టీ అధిష్టానం తనకు ఏ పదవిని ఇచ్చిన ఆ పదవికి కట్టుబడి పని చేస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండలంలో మెజార్టీ ఓట్లను సాధించడంలో ఎనలేని కృషి చేశారు. అలాగే ప్రస్తుత ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు మంచి అనుచరుడిగా ఉంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంలోనే తను పార్టీకి చేస్తున్నటువంటి ఎనలేని కృషిని గుర్తించిన అధిష్టానం మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గా నియామకం చేసింది. ఈ ఉత్తర్వులను మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్. శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తనకు ఇలాంటి పదవి ఇచ్చినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయ కులు సోమయ్య నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలను అందజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



## పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

**చెన్నారావుపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి):** మూడోదశ రెండవ సాధారణ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 30 గ్రామాలలో అమృతండా గ్రామం ఏకగ్రీవమైంది. 29 గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల అధికారులు ఎన్నికలను నిర్వహించారు. 29 గ్రామాల్లో 91 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. 258 వార్డు సభ్యుల స్థానాలకు 35 స్థానాలు వేకగ్రీవం కాగా 223 స్థానాలకు 564 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల అధికారులు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. గ్రామాలలోని ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసు బందోబస్తు నడుమ ఎన్నికలు కొనసాగాయి. చెన్నారావుపేట మండలంలో 83.59 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ తెలిపారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్, ఉప్పరపల్లి గ్రామాలలో హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఓటర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కొంతమంది ఓటర్లు సెల్ఫీ పాయింట్ల వద్దకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నాక ఫోటోలను దిగారు.చెన్నారావుపేట, పత్తి నాయక్ తండా గ్రామాలలో స్వల్ప ఉద్రిక్తత...చెన్నారావుపేట, పత్తి నాయక్ తండ గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ బూత్ల వద్దకు వెళ్లి ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఈరు పార్టీల కార్యకర్తలు గొడవకు దిగారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశమై ఇరు వర్గాలను చదరగొట్టి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను కొనసాగించారు.

# రంగశాయిపేటలో వైభవంగా పడిపూజ మహోత్సవం

### మారుమోగిన అయ్యప్ప శరణు ఘోష

### మహా అన్న ప్రసాద వితరణ



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 17 (జనం సాక్షి)**స్వామియే శరణం అయ్యప్ప... స్వామి శరణం.. అయ్యప్ప శరణం... అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో రంగశాయిపేట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. నగరంలోని రంగ శాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన హరిహర సూతుడు అయ్యప్ప స్వామి 17వ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. అయ్యప్ప మాలధారులు భారీగా హాజరై అయ్యప్ప భజనలు, కీర్తనలు ఆలపించారు. అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరి యోగానంద్ గురు స్వామి ఆలపించిన అయ్యప్ప మధుర గీతాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. వేద బ్రాహ్మణోత్తములైన బ్రహ్మశ్రీ వెలిదే ప్రదీప్ శాస్త్రి మంత్రోచ్చారణలతో నిర్వహించిన పడిపూజలో వందలాదిమంది మాలధారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప అభిషేకాన్ని కనులారా వీక్షించి స్వామి వారి కరుణాకటాక్ష వీక్షణాలకు పాత్రులైనారు. ఈ పడి పూజలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణతో మన సంస్కృతి సాంప్రదాయాలు, సనాతన ధర్మంతో పాటు ప్రజల్లో ఆధ్యాత్మిక భావం వెల్లివిరుస్తుందని అన్నారు. అయ్యప్ప స్వాములు మండల దీక్ష తీసుకుని ఎంతో నియమనిష్ఠలు, క్రమశిక్షణతో దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్ర చేసి అయ్యప్ప స్వామి కరుణ కటాక్ష వీక్షణాలతో పునీతులవుతున్నారని, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. మానసా దేవి ప్రత్యంగిరా దేవి ఉపాసకులు కృపాకర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి 18 మెట్ల యొక్క విశిష్టత, గురువును ఎందుకు పూజించాలి? ఎలా పూజించాలో గురువు యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజలో వెలిదే నరసింహమూర్తి, వెలిదే భార్గవ శర్మ, గురుస్వామి కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, నందా రమేష్, అనుమాండ్ల రమేష్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, దేవులపల్లి మధు, కుంట శ్రీధర్, బూర రవి గౌడ్, పాల రంజిత్, సోమ మనోహర్, పార్వతి శంకర్, బజ్జూరి ప్రభాకర్, దామెరకొండ కర్ణాకర్, బొమ్మగాని సతీష్, పోకల ఈశ్వర్, మిట్టపల్లి కపిల్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దు



### తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ సాయి శ్రీ

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 17 (జనం సాక్షి)** అపరిచిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో గాని తమ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దని సైబర్ సెక్యూరిటీ ఎస్పీ తెలియజేశారు. "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా సైబర్ సెక్యూరిటీవి వరంగల్ కమిషన్ విభాగం ఆధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీవింగ్ డైరెక్టర్ షికా గోయల్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజలతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోందని. ఈ డిజిటల్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని తెలుపుతూ, డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్ లు, పెట్టుబడి మోసాలు, మ్యాట్రిమోనీ,ట్రేడింగ్ యాప్స్ ద్వారా సైబర్ నేరగాళ్ళు ఏవిధంగా మోసాలకు పాల్పడటం జరుగుతుంది. అలాగే ఇలాంటి సైబర్ మోసగాళ్ల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్పీ వివరించడంతో పాటు, ఒక వేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోతే తక్షణమే 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయిన అనంతరం చర్యలు తీసుకోవడం కాకుండా వారి మోసపోకుండా ముందుగానే మీరు అప్రమత్తంగా వుంటే ఇలాంటి సైబర్ నేరాలకు చెక్ పెట్టగలమని ఎస్పీ తెలియచేసారు. అనంతరం సైబర్ నేరాల పట్ల ఏవిధంగా అప్రమత్తం వుండాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం సైబర్ సెక్యూరిటీ వింగ్ వరంగల్ విభాగం డీ. ఎస్పీ గిరికుమార్, ఇన్స్పెక్టర్లు యాసిన్,అశోక్ కుమార్,కళాశాల ప్రిన్స్ పాల్ ప్రకాష్, ఎస్. ఐలు చరణ్ కుమార్, శివ కుమార్, ఎస్.బి.ఐ ప్రాంతీయ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్, తో పాటు కళాశాల హెచ్.ఓ. డి లు ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు షేక్ ముజాహిద్‌కు ఉత్తమ సేవా పురస్కారం



**సారంగాపూర్, డిసెంబర్ 17 (జనం సాక్షి)** తెలంగాణ ముస్లిం ఏక్తా అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సంఘం సేవకులు శేఖ్ ముజాహిద్ కు నిర్మల్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారం ఇచ్చి ఘనంగా సన్మానించారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలలో ఆయన సేవలను గుర్తించి సీనియర్ సివిల్ జడ్జి రాధిక జిల్లా ఖజానా అధికారి సరోజన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా మెమొంటో శాలువాలతో సన్మానించారు. తెలంగాణ ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ సేవలను గుర్తించి అన్ని రంగాలలో సేవలు అందిస్తున్నట్లు ఎం.సీ లింగన్న కృతజ్ఞతలు తెలిపారు. మీ సొసైటీకి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఇందులో పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసీ లింగన్న, సీనియర్ పాత్రికేయులు ఎంఏ వసిం షకీల్ , మహమ్మద్ ఉస్మాన్, పత్తి శివప్రసాద్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాష్మి తదితరులు ఉన్నారు.

# రైల్వే స్టేషన్ సందర్శించిన డివిజనల్ మేనేజర్



**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ను బుధవారం సికిం ద్రాబాద్ డివిజనల్ మేనేజర్ గోపాల కృష్ణ సందర్శిం చారు. రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రైల్వే స్టేషన్ లోని సమస్యలపై ఆరా తీశారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్, ఆటో స్టాండ్ చాలా మంది ప్రయాణికులు వస్తుంటారని, రైల్వే స్టేషన్ బయట ఆవ రణలో మరు గుదొడ్లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. రైల్వే స్టేషన్ లోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్ర మంలో పదో వార్డు తాజామాజీ కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్, ఆటో డ్రైవర్లు, రైల్వే సిబ్బంది ఉన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త గ్రామీణ ఉపాధి బిల్లును తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగా తొలగించడం కేవలం పరిపా లనా మార్పు మాత్రమే కాదని, గాంధీజీ విలువలు, వారసత్వం పట్ల బిజెపి ధిక్కరణను బహిర్గతం చేసే లోతైన ఫాసిస్ట్ సైద్ధాంతిక మార్గదర్శకులు నిజంగా గాడ్సే నిజమైన శిష్యులు అని భారత ప్రజలకు ఇప్పటికే తెలిసిన విషయాన్ని ఈ చర్య ధృవీకరిస్తుందన్నారు. హక్కుల ఆధారిత చట్టాన్ని రద్దుచేసి, దానిని విచక్షణ పథకంగా మార్చడం ద్వారా ప్రభుత్వం హామీ ఇవ్వబడిన ఉపాధి ఆలోచనను అణగదొక్కు తోందన్నారు. వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం అమలు చేసిన ఎంజిఎన్అర్ఇజిఎస్ మన రిపబ్లిక్ చరిత్రలో ఒక ప్రధాన మైలు రాయి అని, పని హక్కు అనే రాజ్యాంగ భావనకు మూల స్తంభం అన్నారు. పట్టణ ప్రాంతా లకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పరిధిని విస్తరించడం ఈ సమయంలో ఎంతో అవసరం అని అన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనం సాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాం డ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టారు. ఈసందర్భం గా జనహిత సేవా సమితి అధ్య క్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 378వ సారి తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజాకవి అందెశ్రీ జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, ఉపాధ్యక్షురాలు హనుమండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, బిమిని కనకయ్య, నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటేసి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

## గురిజాల గ్రామంలో విషాదఛాయలు

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 17 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల గ్రామంలో ఓటు వేసి తిరిగి తమ ప్రాంతానికి ఈ అమ్మాయి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో గురజాల గ్రామానికి చెందిన అలువాల అపర్ణ(35) మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గురజాలలో ఓటు వినియోగించుకునేందుకు భూపాలపల్లి సింగరేణి లో పనిచేస్తున్న ఆమె భర్త దేవేందర్ తో పాటు కుమారున్ని తీసుకొని బుధవారం ఉదయం గురజాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటేసింది. తిరిగి తమ ప్రాంతానికి వెళుతున్న క్రమంలో నర్సాపూర్ మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి మల్టీ కొట్టడంతో అపర్ణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ప్రమాదంలో భర్త దేవేందర్ తో పాటు కుమారునికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఓటు వేసి వెళ్తూ దుర్మరణం పాలైన అపర్ణ మృతి పట్ల గురుజాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన రామాలయ ప్రాంగణం



**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 17(జనంసాక్షి).**జిల్లా కేంద్ర దంలో మాలాధారణ అయ్యప్ప స్వాములు మాలవిరమణ కోసం శబరిమలై యాత్రకు బయలుదేరారు. బుధవారం రోజున మణికంఠ కుటీరం అయ్యప్ప స్వాములు ఇరు ముడి వేసుకొని శబరి యాత్రకు అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో మణికంఠ కుటీరం అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలోని మాలాధారణ అయ్యప్ప స్వాములు మణికంఠ కుటీరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి సామూహిక బిక్షను స్వీకరించారు. రామాలయం నుండి బయలుదేరిన అయ్యప్ప స్వాములు ములుగు పట్టణం చివర వరకు అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ, స్వాముల ఆట పాటలతో మారుమ్మోగుతూ యాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ కుటీరం గురుస్వాములు శ్రీమంతుల విగ్నేశ్వర చారి గురు స్వామి, వెల్దండి కిరణ్ కుమార్ గురు స్వామి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి, వాసు రెడ్డి స్వామి, ప్రశాంత్ రెడ్డి స్వామి, రాకేష్ రెడ్డి స్వామి, బాణాల రాజ్ కుమార్ స్వామి, స్వల్పాల శీను గురుస్వామి, రుద్రోజు ఆనందచారి గురుస్వామి, చందర్ గురుస్వామి, ములుగు అయ్యప్ప భక్తమండలి సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఆత్మకూరులో 87.43 శాతం పోలింగ్ నమోదు




**ఆత్మకూరు డిసెంబర్ 17, (జనం సాక్షి):**మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో ఆత్మకూరు మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మొత్తం 28 వేల 416 ఓటర్లు ఉండగా 87.43% పోలైనట్లు స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో ఎం .శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. వివరాల్లోకి వెళితే ఆగ్రహం పహాడ్ 1221 ఓటర్లు ఉండగా1111 పోలైనట్లు .అక్కంపేట 3006 ఓటర్లు ఉండగా2687 పోల్ అయినట్లు. ఆత్మకూరు 5776 ఓటర్లు ఉండగా 4838 ఓట్లు పోలయినట్లు . చౌళ్ళ పెల్లి 1711 ఓట్లు ఉండగా 1598 ఓట్లు పోలయినట్లు .గుడెప్పాడు 1703 ఓట్లు ఉండగా 1483 ఓట్లు పోలయినట్లు .హౌస్ బుజుర్గ్ 1193 ఓట్లు ఉండగా 1109 పోలైనట్లు ,కామారం1091 ఓట్లు ఉండగా 981 పోలైనట్లు ,కటక్షాపూరు 805 ఓటర్లు ఉండగా 774 పోలైనట్లు, కొత్తగట్టు 819 ఓటర్లు ఉండగా 496 పోలైనట్లు ,లింగ మడుగుపల్లి 620 ఓటర్లు ఉండగా 575 పోలైనట్లు ,మల్కపేట 861 ఓటర్లు ఉండగా 793 పోలైనట్లు, నాగయ్య పల్లి 489 ఓటర్లు ఉండగా 455 పోలైనట్లు ,నీరుకుళ్ళ 3686 ఓటర్లు ఉండగా 3069 పోలైనట్లు, పెద్దాపూర్ 3073 ఓటర్లు ఉండగా 2684 పోలైనట్లు ,పెంచికలపేట 2221 ఓటర్లు ఉండగా 1801 పోలైనట్లు , తిరుమలగిరి 441 ఓటర్లు ఉండగా 390 పోలైనట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఇందులో అత్యధిక శాతం 96.02 కటాక్షపురం కాగా అతి తక్కువ శాతం 81.09 పెంచికలపేట లో పోలింగ్ నామోదు అయినట్లు ఆత్మకూరు ఎంపీడీవో తెలిపారు.

# వెల్లంపల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం పని చేస్తా

## ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ వెంకటరాజిరెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**వెల్లంపల్లి గ్రామాభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నిరంతరం పని చేస్తానని టేకుమట్ల మండలం వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ కూర వెంకటరాజిరెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ గా నాపై నమ్మకంతో గెలిపించినందుకు ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు. గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని ఆయన ఆన్నారు.

# అమెరికా మారథాన్ పోటీలో బుర్ర లాస్యకు మెడల్ అభినందించిన పలువురు నేతలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**అమెరికాలోని మారథాన్ పోటీలో భూపాలపల్లికి చెందిన బుర్ర లాస్య గౌడ్ ప్రతిభ కనబరిచి మెడల్ సాధించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రానికి చెందిన బుర్ర రమేష్, సునిత దంపతుల కూతురు లాస్య అమెరికాలో విద్యనభ్యసిస్తుంది. కాగా అమెరికాలోని అలాభామా స్టేట్స్ హన్స్ విల్ సిటీలో రాకెట్ సిటి మారథాన్ 21 కిలో మీటర్ల విభాగంలోపాల్గొన్న లాస్య గౌడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ సాధించింది. అమెరికాలో పాల్గొన్న ఏకైక తెలంగాణ అమ్మాయిగా లాస్య కీర్తి గడించింది. ప్రతిభ కనబర్చిన లాస్యను అలాభామా యూనివర్శిటీ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.గతంలో కూడా లాస్య 21 సంవత్సరాలకే ఐసీసీ క్రికెట్ కోచ్ లెవెల్ వన్ సర్టిఫికెట్ అందుకుంది. లాస్య గౌడ్ అమెరికాలోని మీనాసోటా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు తెలంగాణ అండర్ 19 క్రికెటర్ పోటిలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న లాస్య విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతమ్ రెడ్డి, సింగరేణి స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్స శ్రీనివాస్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పొక్కూరి చినరాజయ్య, పూతల సమ్మయ్య క్రికెట్ కోచ్ శ్రీనివాస్ లు బుర్ర లాస్య గౌడ్ ను అభినందించారు.

# కుటుంబ వేధింపులు, ఆత్మహత్య ప్రేరేపణ కేసులో 5 ఏళ్ల జైలుశిక్ష, ఆరువేల జరిమానా




**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి)**కుటుంబ వేధింపులు, ఆత్మహత్య ప్రేరేపణ కేసులో నేరస్థుడికి ఐదేళ్ల జైలుశిక్ష, ఆరువేల రూపాయల జరిమానా విధిఁచినట్లు బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నెన్నెల మండలం ఆవడం గ్రామానికి చెందిన అసాది బాపు తన భార్య అయిన అసాది స్వప్నను తరచూ అనుమానిస్తూ కొడుతూ ఉండేవాడని, స్వప్న తన తల్లిగారింటికి వెళ్లి మూడు రోజుల తర్వాత వస్తే ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్ళావు అని అనుమానించి కొట్టగా స్వప్న మనస్తపానికి గురై 2014 అక్టోబర్ 12న ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. 108 సమాచారం అందించి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ తీసుకెళ్లరని, తన చెల్లినీ అనుమానిస్తూ శారీరకంగా, మానసికంగా హింసించిన తన బావ అసాది బాపుపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు. ఎస్సై తిరుపతి, ప్రస్తుత ఎస్సై ప్రసాద్ కేసు విచారణ జరిపి ఛార్జ్ షీట్ వేసి కోర్టులో సమర్పించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్, మంచిర్యాల అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ మార్యన్ రాజు, హెడ్ కానిస్టేబుల్ 2022, తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్, కోర్టు లైసెన్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, గోవిందరావు సాక్షాదారాలను, సాక్షులను కోర్టు ముందు ప్రవేశ పెట్టగా మంచిర్యాల అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ జడ్జి రమ మోహన్ రెడ్డి నేరస్థుడికి ఐదేళ్ల జైలు శిక్ష, ఆరువేల రూపాయల జరిమానా విదిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాల సమర్పణ, కోర్టు వాదనల ద్వారా తీర్పు సాధించడంలో కృషి చేసిన బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, ఎస్సై ప్రసాద్, లీగల్ టీమ్ ను రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డీసీపీ, బెల్లంపల్లి ఏసీపీ అభినందించారు. మహిళపై దాడులు, గృహ హింస, వేధింపుల కేసుల్లో పోలీసు శాఖ కఠిన వైఖరి కొనసాగిస్తుందని, న్యాయం కోసం బాధితులకు తోడుగా ఉంటుందని, నేరస్తులకు తప్పకుండా శిక్షపడేలాగా చట్టబద్ధంగా కృషి చేస్తుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# కార్మిక సంఘాలు ఏకమై ఉద్యమ జేఏసీలోకి రావాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి)**సింగరేణి పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు ఏకమై ఉద్యమ జేఏసీలోకి రావాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అన్ని కార్మిక సంఘాలతో కలిసి సింగరేణి గనుల వేలం పాటలు ఆపాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని తదితర కార్మిక వర్గం దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల్లో బీఎంఎస్ ను మినహాయించి నాలుగు జాతీయ కార్మిక సంఘాలను ఈపోరాటాలకు పెద్దన్న పాత్ర పోషించాలని సమావేశాలకు వచ్చి చర్చించాలని కోరినప్పటికి ఏఐటియుసి ఉలుకు పలుకు లేకుండా దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. ఓవైపు 9 సంఘాలతో ఏర్పడ్డ సేవ్ సింగరేణి జేఏసీ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సింగరేణిలో ఉద్యమాలు చేస్తుండగా, అందరితో కలిసి రాకుండా వేరు కుంపటి పెట్టుకుని యజమాన్యం మెప్పుకోసం పోరాటం ఫోజులు కొట్టారని ఎద్దేవా చేశారు. దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణలను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. చిన్న కార్మిక సంఘాలని ఏ సంఘాలనైతే చులకన చేస్తున్నారో అవే కార్మిక సంఘాలు సమ్మెలు చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్రను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటియుసి నేతలు మరిచినట్టున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు లోబడి వేలంలో పాల్గొంటే, సింగరేణితో సహా ఆదాని, మెగా కృష్ణారెడ్డి, ఏఎమ్మార్, తెలంగాణ జెన్కో కూడా పాల్గొంటాయన్నారు. సింగరేణి పరిరక్షణ పట్ల ప్రాతినిత్య సంఘానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని, సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గునిక్షేపాలున్న అన్ని బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఠాకూర్ మణి రామ్ సింగ్, ఎండీ చాంద్ పాషా, అంబాల మహేందర్, నీరేటి రాజన్న, పోచమల్లు, గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# సెల్యూట్.. జయరాజ్ పోలీస్



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 17 (జనం సాక్షి)** చెన్నారావుపేట మండలం బోజేరువు గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పని తీరుకు ప్రజలు సెల్యూట్ పోలీస్ అన్న అని మెచ్చుకుంటున్నారు. గ్రామానికి చెందిన ఓ పండు ముసలావిడ ఓటు వేసేందుకు పోలి ంగ్ కేంద్రానికి వచ్చే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని గమనించిన హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ ఆమెను తన భుజాలపై పోలింగ్ కేంద్రంలోకి మోసుకు వెళ్లారు. ఈ దృశ్యం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది.

# గ్రామదేవతల ఊరేగింపు

**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో బుధవారం గ్రామదేవతల ఊరేగింపు చేపట్టారు. డప్పు చప్పుళ్లతో లక్ష్మి దేవర, మారమ్మ దేవతలను ఊరేగింపు చేశారు. ఇంటింటికి తిరిగి అమ్మవార్లు భక్తులకు మొక్కులను స్వీకరించారు. అమ్మవార్ల ఊరేగింపుతో గ్రామంలో పండగ శోభ సంతరించుకుంది. అమ్మవార్లను భక్తి శ్రద్దలతో కొలిచారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 17 (జనం సాక్షి) :**హనుమకొండ జిల్లా శాయంపేట, దామెర మండల కేంద్రాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు. శాయంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ సరళి, ఓటింగ్ శాతం గురించి ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల్లో రెండువేలకుపైగా ఓటర్లు ఉన్న పెద్ద గ్రామపంచాయతీలు ఉన్నచోట్ల నాలుగు టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియను అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కు సంబందించిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మండల ప్రత్యేకాధికారులు జయంతి, బాలరాజు, ఎంపీడీవోలు ఫణి చంద్ర, కల్పన, తహసిల్దార్లు ప్రవీణ్ కుమార్, జ్యోతి వరలక్ష్మి దేవి,అధికారులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నికైన కొత్త సర్పంచ్ లు బుధవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి వారికి శాలువాలు కప్పి సత్కరించారు. భూపాలపల్లి మండలం పంబాపూర్, దీక్షకుంట, గొర్లవీడు తండా, సుబ్బక్కపల్లి, రాంనాయాక్ తండా గ్రామాల సర్పంచ్ లు వాసంపల్లి భవాని మహిపాల్ రెడ్డి, పుల్లా అరుణా లక్ష్మారెడ్డి, నంగావత్ రాజు నాయక్, గాజుల రమాదేవి, అమృ నాయక్, టేకుమట్ల మండలంలోని టేకుమట్ల, ద్వారకపేట, సోమన్ పల్లి, బందపల్లి, కలికోట గ్రామాల సర్పంచ్ లు మాట్ల శ్రీనివాస్, చెలకాని కళ రవి, రామ ఉమా దేవేందర్, మేకల లతరాజు, పిట్టల భాగ్యలక్ష్మి వీరస్వామి, చిట్యాల మండలం రామచంద్రపురం, వరికోల్ పల్లి, లక్ష్మీపురంతండా, కొత్తపేట, జూకల్, తిరుమలాపూర్, వెంచరామి గ్రామాల సర్పంచ్ లు గాజే హేమలత అశోక్, పాశం పుష్పలత కుమార్, బానోత్ స్వప్న శ్రీనివాస్, ఉమ్మనవేణ పద్మ శంకర్, ఎలగొండ సంధ్య తదితరులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సన్మానం చేశారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 17 (జనం సాక్షి)**( గామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ పంచాయితీలు పురోభివృద్ధి సాధించడానికి కాంగ్రెస్ ప్రజాపాలనలో గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి గెలుపొందిన అభ్యర్థులకు సహకరించి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న లక్ష్యానికి అనుగుణంగా అందరు పనిచేయాలని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోరుతూ గెలుపొందిన సర్పంచులు, ప్రజాస్వామ్య వాదులకు విద్యావంతులకు, మేధావులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటా మన్నారు. దుగ్గొండి మండలంలోని 34 గ్రామపంచాయతీలలో రెండో విడత కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,విద్యావంతులకు, మేధావులకు, అక్క చెల్లెల్లకు, అన్నతమ్ముల్లకు ముఖ్యంగా,గౌరవ శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారి అభిమానులకు మండల పార్టీ నుంచి శిరస్సు వంచి హృదయ పూర్వక నమస్సుమాంజలులు తెలిపారు .రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో మన మండలంలో 34 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థులు - 20,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మిత్ర పక్షం %మీ% పార్టీ -1, ఏకగ్రీవ గ్రామ పంచాయతీ 01, మొత్తం 22 గ్రామ పంచాయతీలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లు అఖండ విజయంలో మీ పాత్ర అమోఘమైనదనీ రమేష్ అన్నారు. ఈ విజయం ప్రజా విజయమని కార్యకర్తలకి అంకితం అని మండల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం ఉంచి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడంతో మన బాధ్యత మరింతగా పెరిగింది ప్రజలకు జవాబుదారీగా ఉంటూ అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కృషి చేస్తామని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతామన్నారు .మండలంలోని 34 గ్రామ పంచాయతీలల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని,మీ ప్రతి సమస్యను ఎమ్మెల్యే- ఎంపీ చొరవతో పరిష్కరించి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరే విధంగా కృషి చేస్తానని తెలుపుతూ,రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ఇదే తరహాలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే దిశగా పని చేయాలని చుక్క రమేష్ కోరారు.

# 6వారాల సైబర్ అవగాహన కాంపెయిన్"

## కార్యక్రమంసైబర్ నేరాలపైనా పోస్టర్ లను విడుదల జిల్లా కలెక్టర్




ములుగు,డిసెంబర్17(జనం సాక్షి):-తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ మరియు 6వారాల సైబర్ అవగాహన కాంపెయిన్" కార్యక్రమంలో భాగంగా, సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సైబర్ నేరాలపైనా పోస్టర్ లను విడుదల చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు,ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైన మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్, %www.cybercrime.gov.in%, క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్...రాహుల్ శర్మ

**మల్హర్, డిసెంబర్ 17(జనం సాక్షి)**మూడో దశలో మల్హర్ మండలం లో జరుగుతున్న గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియను బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు గుర్తించిన 35 క్రిటికల్ మరియు సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మల్హర్ మండలంలో 11 మొత్తం 35 పోలింగ్ కేంద్రాలలో జరుగు తున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. అలాగే 32 మంది సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రి యను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికలు పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కారు జోరుకు.... కాంగ్రెస్ బేజారు



**ఆత్మకూర్, డిసెంబర్ 17 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలోని 12 వార్డులకు కాంగ్రెస్ 7,బి ఆర్ ఎస్ 3 ఇండిపెండెంట్ అభ్యర్థులు 2 కైవసం చేసుకున్నారు. గ్రామంలో మొత్తం ఓటర్లు 3686 ఉండగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు 3069 మంది వినియోగించుకున్నారు. నీరుకుళ్ళ బి ఆర్ ఎస్ గ్రామ సర్పంచ్ గా తడక నీరజ- శ్రీనివాస్ గౌడ్ గణ విజయం సాధించారు. గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని అందుకే ప్రజలు నన్ను ఆరాధించారని సర్పంచ్ నీరజ- శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి, డిసెంబర్ 17, (జనంసాక్షి)**రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు బెల్లంపల్లి సీఓఈ 9వ తరగతి విద్యార్థి పొట్ట లక్ష్మీనరసింహ ఎంపి కయ్యాడు. ఈనెల 8న కాగజ్నగర్ పట్టణంలో అండర్ 14 విభాగంలో బాక్సింగ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు పథకాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆకిడి విజయ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇండివిడ్ ఈవెంట్స్ లో ప్రతిభ కనబరిచి, క్రీడా భవిష్యత్తుతో పాటు క్రమశిక్షణ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దశరథం, కొండలరావు, విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చుక్కుర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ



**మహదేవపూర్ డిసెంబర్ 17 (జనంసాక్షి)** మహదేవపూర్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సంకీర్త్ తనిఖీనిర్వహించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ మాట్లాడుతూ. రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం 17న మూడో విడత నాలుగు మండలాల్లో మలహర్ .కాటారం. మహముత్తారం మహదేవపూర్ గ్రామ పంచాయతీలో ఎన్నికల్లో భాగంగా మహదేవపూర్ లో పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగింది. జిల్లాలో మూడు విడుదలుగా ఎన్నికలు జరుగుతున్నం దున జిల్లాలో మొదటి విడత 81% ఓట్లు పోలింగ్ అయినవని . రెండో విడత 85% మూడో విడత జరుగుతున్న ఎన్నికల్లో 85% పోలింగ్ కావచ్చు అని జిల్లాఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. క్రిటికల్ లొకేషన్ దగ్గర ఎస్ఐ ర్యాంక్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని 12 లొకేషన్ లో రూట్ మొబైల్స్ ఎస్ఐ ర్యాంకు వాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని. ముగ్గురు డిఎస్పీ ర్యాంకు సంబంధించిన ఆఫీసర్లను పెట్టుకోవడం జరిగిందని మహదేవమండలంలో అడిషనల్ ఎఎస్పీ నరేష్ కుమార్ ను పెట్టుకోవడం జరిగిందని. ఇక్కడ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నావని ఎన్నికల్లో పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఓటు వేయడానికి ఇంకా 25 నిమిషాలు ఉందని ఓటు వెయ్యని వారు ఉంటే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంటీన్ సెక్షన్ దగ్గరకు వచ్చి ఉండకూడదని 144 సెక్షన్ విధించడం జరిగిందని వచ్చిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి అన్నారు. ఆయన వెంట ఏఎస్పి నరేష్ కుమార్. లోకల్ సీఐ వెంకటేశ్వర్లు. ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

# భైంసా ఎన్నికల కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**భైంసా డిసెంబర్ 17 (జనం సాక్షి) :** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో కల్పించిన వసతులను చూశారు. పోలింగ్ బూత్ ల వారీగా తిరుగుతూ, జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరుసలో నిలబడ్డ ఓటర్లతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయో, అన్ని వసతులు కల్పించారో లేదో వాకబు చేశారు. ఎన్నికల అధికారులు అన్ని ఫారములను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూరించాలని అన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పూర్తయ్యే వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను సమయానికి అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రాంతాన్ని పరిశీలించి, ఓట్ల లెక్కింపు కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారో లేదో చూశారు. ఓటింగ్ పూర్తి అవ్వగానే ఓట్ల లెక్కింపు ప్రక్రియ



ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నికను పారదర్శకంగా చేపట్టాలని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. వైద్య శిబిరం, సహాయ కేంద్రాలను పరిశీలించారు. ఆ తర్వాత కుబీర్ మండలం మాలేగాం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని చూశారు. అధికారులకు పలు కీలుక సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండు దశల్లో ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా పోలింగ్ పూర్తయిందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో పాలుపంచుకున్న అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల కేంద్రం తనిఖీలలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, కుబీర్ ప్రత్యేక అధికారి (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ) శంకర్, తహసిల్దార్ లు ప్రవీణ్ కుమార్, శివరాజ్, ఎంపీడీవోలు నీరజ్ కుమార్, సాగర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో మూడో విడత ప్రశాంతం

కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడత లో పోలింగ్ 78.65 శాతం, రెండో విడతలో పోలింగ్ 82.93 శాతం నమోదు కావడంతో, పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు.

ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

# బొక్కలగుట్ట గ్రామ సర్పంచ్ కాంగ్రెస్

**పులిమడుగు సర్పంచ్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలుపు**

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 17 (జనంసాక్షి):** చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాసు శ్రీనివాస్, పులిమడుగు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి భుక్య బుజ్జి - మోహన్ గెలుపొందారు. బొక్కల గుట్ట గ్రామంలో మొత్తం1292 ఓట్లు ఉండగా ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన పోలింగ్ లో 1127 ఓట్లు పోలు అయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి మాసు శ్రీనివాస్ కు 638 ఓట్లు పోలు కాగా, స్వతంత్ర అభ్యర్థి గజ్జి మల్లయ్య 420 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ప్రత్యర్థి అయిన మల్లయ్య మీద 280 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.దీంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అటు పులిమడుగులో మరో వైపు పులిమడుగు గ్రామ పంచాయతీలో 1290 ఓటర్లు ఉండగా 1155 ఓట్లు పాలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి భుక్య బుజ్జి -మోహన్ 636 ఓట్లు పోలవ్వగా, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దరావాత్ నందిని - వినోద్ కుమార్ కు 499 ఓట్లు పోలయ్యాయి. రెబల్ అభ్యర్థి భుక్య బుజ్జి ప్రత్యర్థి నందినిపై 137 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రెండు గ్రామ పంచాయతీలో గెలుపొందిన అభ్యర్థులు సంబరాలు చేసుకున్నారు.

# ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

పెరిగిందని, గ్రీన్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని, తద్వారా పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మూడవ విడతలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని, నాలుగు మండలాల్లోని 110 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు మొత్తం 282 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు గాను 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, ఇతర పోలింగ్ స్టేషన్లలో వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.మొదటి విడత లో పోలింగ్ 86 శాతం, రెండో విడతలో పోలింగ్ 88 శాతం నమోదు కావడంతో, పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

నాలుగు మండలాల్లో మొత్తం 102 గ్రామపంచాయతీలు, 809 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణ జరుగుతోందని అన్నారు. 7 గ్రామపంచాయతీలు, 137 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని వెల్లడించారు.

పోలింగ్ నిర్వహణకు సుమారు 4 వేల మంది సిబ్బందిని నియమించామని, ఇందులో 1500 మంది పోలీస్ సిబ్బంది, 2400 మంది పోలింగ్ అధికారులు, మైక్రో అబ్సర్వర్ల ,ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 నుండి కౌటింగ్ ప్రారంభమవుతుందని, ముందుగా వార్డుల కౌంటింగ్ , తర్వాత గ్రామపంచాయతీ లో సర్పంచ్ కౌంటింగ్ జరుగుతుందని వారన్నారు మేజర్ గ్రామపంచాయతీలలో త్వరగా ఫలితాలు వచ్చేలా ఎక్కువ టేబుల్స్ ఏర్పాటు చేసి ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్వోలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మూడవ విడతలో 809 వార్డ్ స్థానాలను కౌంటింగ్ ఫలితాలు త్వరితంగా ఇచ్చుటకు ప్రణాళికలు సిద్ధం చేశామని.. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ మరియు కౌంటింగ్ జరుగుటకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓలు ఉమారాణి, సుమా, నోడల్ అధికారులు, ఎంపిడీవోలు, తహశీల్దార్లు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం



**ఖానాపూర్ రూరల్ 17 డిసెంబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండల లోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన మస్కాపూర్ సర్పంచ్ దొనికేని లక్ష్మి దొనికేని దయానంద్ తర్లపాడ్ సర్పంచ్ పొలంపెల్లి సచిన్ ,ఉపసర్పంచ్ సార్ల నర్సయ్య మరియు రాజుర ఉప సర్పంచ్ శెట్టి సంజీవ్ ,శెట్టి వసంత మరియు రాజుర వార్డు సభ్యులకు మేడంపల్లి సర్పంచ్ రాజు నాయక్ , గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,మరియు వార్డు మెంబర్లు లను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్ అహ్మద్ ఖాన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు కడార్ల గంగ నరసయ్య , ఖానాపూర్ పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షులు శౌకత్ పాషా , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ రాహిల్ ,మాజీ ఉపసర్పంచ్ నేరల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిగల గంగాధర్ సీనియర్ నాయకులు నేతా శ్యామ్ ,మొహమ్మద్ ఇద్రీస్ , షేక్ ముషీర్ ,షేక్ ఆమేర్ పాల్గొన్నారు.

# శ్రీ మహా ఆడేల్లి పోచమ్మ ఆలయంలో మండల పూజ

**సారంగాపూర్,డిసెంబర్17(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో సుప్రసిద్ధ శ్రీ మహా మడల్లి పోచమ్మ నూతన విగ్రహ పున:ప్రతిష్టాపన జరిగి బుధవారం నాటికి 41 రోజులు పూర్తయిన నేపథ్యంలో దేవస్థానంలో “మండల పూజ”కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం శ్రీ గురుమంచి చంద్రశేఖర వర్మ వేద పండితుల నిర్వహణలో జరిపారు. ఉదయం 8 గంటలనుండి భగవత్ ప్రార్థన, గోపూజ,విశేష సంకల్పం, శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యా వచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, వాస్తు మాతృక,యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండలారాధన, అష్టోత్తర కళాభిషేకం, చండీ పారాయణం, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవతా హోమం, సూక్త మూల మంత్ర హోమం, సంబర హోమం, బలి ప్రధానం పూర్ణాహుతి, కుంభ





ప్రోక్షణ, హారతి మంత్రపుష్పం, మహా ఆశీర్వచనా కార్యక్రమాలు జరిపారు. ఇట్టి పూజా కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పారిశ్రామికవేత్త అల్లోల మురలీధర్ రెడ్డి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐరా నారాయణరెడ్డి, నూతన సర్పంచ్లు దండు సాయన్న, కోనేరు భూమన్న, వడ్లకొండ నవీన్, ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, ఆలయ ఈవో భూమయ్య, రోడ్డ మారుతి, రాజేశ్వర్, నారాయణరెడ్డి, వీరయ్య ,ముత్యం రెడ్డి తదితరులు ఉన్నారు.

## గెలుపొందిన సర్పంచులు వీరే.....

**ఆత్మకూర్, డిసెంబర్ 17 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలో మూడవ విడుద స్థానిక సంస్థ ఫలితాలలో 16 గ్రామపంచాయతీలకు గాను11 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందింది. టీఆర్ఎస్ 4 సర్పంచ్ స్థానాలలో గెలుపొందగా పెద్దాపురంలో కేవలం నాలుగు ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. మండలంలోని చౌలపల్లి గ్రామంలో బిజెపి అభ్యర్థి గెలుపొందారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పి శుభం ప్రకాష్ సిఐలు సంతోష్ రంజిత్ కుమార్ తో పాటు పోలీస్ బలగాలు భారీ బందోబస్తు నిర్వహించారు. పరకాల ఆర్డిఓ నారాయణ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పెద్దాపూర్ గ్రామంలో అతి స్వల్ప మెజార్టీతో ముందుగా బి ఆర్ ఎస్ తరువాత కాంగ్రెస్ సర్పంచ్ గా ఎలుకటి రవి 9 ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు

ఆత్మకూర్ పర్వతగిరి మహేశ్వరి ( కాంగ్రెస్), అక్కంపేట ముద్దం సాంబయ్య ( కాంగ్రెస్), తిరుమలగిరి బురదేవేంద్ర (కాంగ్రెస్), మల్కపేట బుస పద్మ ( కాంగ్రెస్), నాగయ్య పల్లి గుండాల క్రాంతి( కాంగ్రెస్), గూడెప్పాడు పరికి రమేష్( కాంగ్రెస్), కొత్తగట్టు సవ్వడి శ్రీజ( కాంగ్రెస్), హౌస్ బుసర్గ్ ఎస్.కె మౌలా (కాంగ్రెస్), కటాక్షపురం షాబిన్ ( కాంగ్రెస్), అగ్రం పహాడ్ గంగుల మహేందర్( కాంగ్రెస్), చౌలపల్లి మోరే రాజేశ్వరరావు (బిజెపి), లింగమడుగు పల్లి వేముల నవీన్ (బిఆర్ఎస్), నీరుకుళ్ళ తడక నీరజ (బి ఆర్ ఎస్), పెంచికల్ పేట మందపల్లి మరియా( బి ఆర్ ఎస్), పెద్దాపురం ఎలుకటి రవి (కాంగ్రెస్) కామారం తోట లక్ష్మి (బి ఆర్ ఎస్).

## మహదేవపూర్ మండలంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభంజనం

- **18 జి పి సర్పంచులకు 14 కాంగ్రెస్ పార్టీ సర్పంచుల గెలుపు**
- **మూడు బి ఆర్ ఎస్ ఒకటి ఇండిపెండెంట్**

మహదేవపూర్: డిసెంబర్ 17 (జనంసాక్షి) మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతుంది వివిధ గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులు గెలిచిన విధానాలు చూస్తుంటే అధికార పార్టీ ప్రభంజనం కొనసాగుతుంది. మండలములో 18 గ్రామపంచాయతీలో 14 కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించినారు. మూడు బి ఆర్ ఎస్ ఒకటి ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. గ్రామాల్లో గెలిచిన అభ్యర్థుల వివరాలు. మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హసీనాబానో సర్పంచ్ గా విజయం సాధించారు. 14 వార్డు మెంబర్లకు 11 వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ గెలిచినవి. ఎన్నికల్లో గెలిచిన జిపి సర్పంచులు పెద్దంపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బీసుల లావణ్య. కుదురుపల్లి గ్రామంకాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్ల సమ్మయ్య. ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ రెబల్ అభ్యర్థి మోతే నీలారాణి ఏన్కపల్లి సర్పంచ్ అభ్యర్థి పర్శబోయిన నిర్మల. ఎలికేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పల్లెపెద్ద రాజయ్య. మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెన్నపురెడ్డి సంజీవరెడ్డి. మద్దులపల్లి రెబల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలుపుల సరిత. పలుగుల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గారే విజయలక్ష్మి. చంద్రుపల్లికాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గురిసింగబాపు. రాపల్లికోట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల గట్టయ్య. బొమ్మపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి. బెగులూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆకుల రాజయ్య.. సూరారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకల శంకరమ్మ. కాళేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెన్నపరెడ్డి మోహన్ రెడ్డి. అన్నారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నీర్ల ప్రభాకర్. బ్రాహ్మణపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పేటలత . అంబటిపల్లి ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి గుజ్జుల లావణ్య. గెలుపొందినారు.

## ఘనంగా పెన్షనర్స్ డే



**రాయపర్తి,డిసెంబర్ 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పెన్షన్ సంఘం ఆధ్వర్యంలో సీనియర్ పెన్షనర్లు,ఫ్యామిలీ పెన్షనర్లను ఘనంగా సన్మానం చేశారు.సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్,రావుల భాస్కర్ రావు ఆధ్వర్యంలో తుమ్మల ఎల్లయ్య,పెద్దగోని ప్రేమనలీల,సోమలక్ష్మి, మురలాచారి, సీనియర్ పెన్షన్ దారులు నగలకు సన్మానం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో ఎండి ఉస్మాన్,రావుల భాస్కరరావు మాట్లాడుతూ పెన్షనర్లు గౌరవ ప్రదంగా బ్రతికేందుకు 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో సాధించిన ఘనవిజయం స్ఫూర్తిదాయకమైనదని పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు ఎండి రహీం, ప్రేమలీల, భాగ్యలక్ష్మి,ఉప్పు రామ్మూర్తి,తదితర సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు.



## తోపనగడ్డ తండా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకురాలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి):** మండలంలోని తోపనగడ్డ తండా పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకురాలు బాలమాయాదేవి సందర్శించారు. బుధవారం రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియను, కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

## కొప్పూరులో నూతన సర్పంచ్‌కు వార్డు సభ్యులకు ఘన సన్మానం



**భీమదేవరపల్లి, డిసెంబర్ 17(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామపంచాయతీకి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన గద్ద కుమారస్వామిని గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొప్పూరు హనుమన్ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా,ఆలయ కమిటీ చైర్మన్ కాసగొని రమేష్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌తో ఉప సర్పంచ్ మిర్యాల రాజు రాణి పాటు వార్డు సభ్యులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించాలని వారు ఆకాంక్షించారు. సన్మాన స్వీకరణ అనంతరం సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ,గ్రామ సర్వతోముఖాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తాగునీరు,డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం,సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. వార్డు సభ్యుల సహకారంతో ప్రజలకు చేరువగా ఉండే పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు, గ్రామపంచాయతీ వార్డు నెంబర్స్ నాయకులు ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి గ్రామ నాయకులకు ఎమ్మెల్యే సన్మానం



**పర్వతగిరి,డిసెంబర్ 17,(జనం సాక్షి) :** పర్వతగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల జరిగిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,ముఖ్య నాయకులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రాంచందర్,ఉపాధ్యక్షులు చనమాల నరసయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్,కందికట్ల అనిల్ పర్వతగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

- **మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి**



**చెన్నారావుపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి) :** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన స్వగ్రామమైన చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో తన సతీమణి శాలిని రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం 8వ వార్డులో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. తన కుమారుడు అవియుక్త్ రెడ్డి మొదటిసారి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఓటు హక్కును మొదటిసారి వినియోగించుకోవడానికి అమెరికా నుండి అమీనాబాద్ గ్రామానికి వచ్చినట్లు అవియుక్త్ రెడ్డి తెలిపాడు.

## కాళేశ్వరం సర్పంచిగా మోహన్ రెడ్డి



**కాళేశ్వరం , డిసెంబర్ 18 , ( జనం సాక్షి) :** భూపాల్ పల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం సర్పంచి గా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెన్నపరెడ్డి మోహన్ రెడ్డి 1010 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 487 ఓట్లు రాగా , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 1497 ఓట్లు వచ్చాయి. జిల్లాలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థిగా రికార్డు సృష్టించారు. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఉన్నపటికీ ప్రజలు మోహన్ రెడ్డి ని గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉప సర్పంచ్ గా మూడవ వార్డు నుండి గెలుపొందిన చెమ్మాల సుధీర్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు వారికి అభినందనలు తెలియజేశారు.

## లారీ బోల్తా తప్పిన ప్రమాదం



**పెద్దవంగర డిసెంబర్ 17(జనం సాక్షి) :** లారీ బోల్తా పడి పెద్ద ప్రమాదం తప్పిన ఘటన.. పెద్దవంగరలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. తొర్రూర్ నుంచి హైదరాబాద్ వైపు బొగ్గులోడుతో వస్తున్న లారీ పెద్దవంగర శివారు రామచంద్ర తండా ఎక్స్ రోడ్డు వద్దకు రాగానే లారీ డ్రైవర్ అతివేగంగా, జాగ్రత్తగా లారీని నడపడంతో డివైడర్ మీది నుంచి దూసుకొచ్చి సర్వీస్ రోడ్డు పక్కన పడిపోయింది. లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి. పెద్ద ప్రమాదం కాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో మూడు విద్యుత్ స్తంభాలు నెలకూలడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పక్కన ఇండ్లలో ప్రజలు ఉండడంతో వారికి పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ పునరుద్ధరణ చేయడానికి విద్యుత్ అధికారులు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడ్డారు.

## వేముల యాదమ్మ పార్థిహదేహానికి నివాళులర్పించిన అక్కెనపల్లి బాలరాజు



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 17 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ లో వేముల యాదమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అక్కెనపల్లి బాలరాజు బుద వారం రోజున తాటికొండ లోని వేముల యాదమ్మ ఇంటిని సందర్శించి వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించరు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మరపాక కవిత-మనోహర్, వార్డెమెంబెర్స్ పెరబోయిన కుమార్ యాదవ్, మరపాక అశోక్, నాయకులు మేకల మల్లేష్ యాదవ్,బండ సంపత్ యాదవ్,లునావత్ జయపాల్ నాయక్ పాల్గొన్నారు.

## ఖానాపురం మండలంలో గెలుపొందిన సర్పంచులు వీరే..

**మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు.. కౌంటింగ్...**

**ఖానాపురం, డిసెంబర్ 17 (జనం సాక్షి):** ఖానాపురం మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో. ఫలితాలు వెలువడిన వాటిలో 20 గ్రామ పంచాయతీల గాను18 సర్పంచుల ఫలితాలు వెల్లడైనవి. అందులో 10 కాంగ్రెస్ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచినఎనిమిది బిఆర్ఎస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందారు.ఇంకో రెండు ఫలితాలు ఖానాపురం బుధరావుపేట గ్రామ పంచాయితీల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగి ఫలితం వెలువడాల్సి ఉంది. ఇప్పటివరకు గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు ధర్మరావుపేట గ్రామం మన్రోస్ వెంకన్న, అయోధ్య నగర్ కుసుమ విమల, మనబోతుల గడ్డ ఆబోతు శ్రీలత, చిలుకమ నగర్ బాదరబోయిన నరేష్, కొడి మాట్ తండా లకవత్ వసంత, భద్రతండ భానోత్ వీరన్న, మంగళ వారి పేట గొంది సుజాత, కొత్తూరు జాటోత్ వినోద్ కుమార్, పీరియ తండా విజయ, చిలకమ్మ తండా దారావత్ మంజుల, బాలు తండా సునీత, రంగాపురం పిండి అనూష, రాగంపేట ఎలగందుల రాజు, బోటి మీది తండా భూక్య భాను ప్రసాద్, వేప చెట్టు తండా బండమీది మామిడి తండా బోడ రమేష్, దబిరిపేట సురేష్, అశోక్ నగర్ జాడి అచ్చితం సర్పంచులుగా గెలుపొందారు. ఉదయం నుండి ఒంటి గంట వరకు ఎన్నికల పోలింగ్ సరళి ప్రశాంతంగా జరిగే కౌంటింగ్ రసవత్తరంగా కొనసాగి చివరికి సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులు ఈనెల 22న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## మంత్రి సీతక్కకు బహుమతిగా ఇస్తున్నాం



**కొత్తగూడ డిసెంబర్ 17 జనంసాక్షి:** మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలం లోని 24 గ్రామపంచాయతీ లకు ఏకగ్రీవంగా 6 కాంగ్రెస్ గెలుపొందగా మూడో విడత 18 గ్రామ పంచాయతీలకు ఎన్నిక నిర్వహించడం జరిగింది.ఇందులో కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 1 గెలవడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి మాట్లాడుతూ మంత్రి సీతక్క,కాంగ్రెస్ పార్టీ తోనే ఈ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.సర్పంచ్ వార్డ్ నెంబర్ అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి సీతకు బహుమతిగా ఈ మండలాన్ని గెలిపించి ఇవ్వడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం నెలకొంది.

## నూతనంగా గెలిచిన అభ్యర్థులకు సన్మానం



**కౌటాల డిసెంబర్ 17 (జనం సాక్షి) :** మండలంలోని తాటిపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భడ్గే ,సంతోష్, వార్డ్ మెంబర్ లను సన్మానించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయాలని సూచించారు.అధికారం వచ్చిందని అహంకారాన్ని దరి చేరనివ్వకుండా ప్రజలతో మన్ననలు పొందాలని తెలిపారు.పార్టీలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిని అలాగే కొనసాగిస్తామని తెలిపారు.

# చెన్నారావుపేటలో గెలుపొందిన సర్పంచులు వీరే...

**చెన్నారావుపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి):** చెన్నారావుపేట మండలంలోని 29 గ్రామాలలో బుధవారం జరిగిన ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. మండలంలోని 30 గ్రామాలకు అమృతండా గ్రామ సర్పంచ్ గా బోడ వీరాసింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 29 గ్రామాలకు ఎన్నికలను నిర్వహించారు. గొల్లభామ తండా సర్పంచ్ గా బానోతు బాలు కాంగ్రెస్, పుల్లయ్యబోడు తండా సర్పంచ్ గా భూక్య బద్రి కాంగ్రెస్, 16 చింతల తండా సర్పంచ్ గా బానోతు విక్రమ్ కాంగ్రెస్, తోపనగడ్డ తండా సర్పంచ్ గా బానోతు శారద కాంగ్రెస్, జోజిపేట నారాయణ తండా సర్పంచ్ గా లావుడియా చందు కాంగ్రెస్, బోడ మాణిక్యం తండా సర్పంచ్ గా భూక్య ఉమ కాంగ్రెస్, ధర్మ తండా గ్రామ సర్పంచ్ గా బోడ రవి కాంగ్రెస్, శంకరం తండా గ్రామ సర్పంచ్ గా భూక్య లావణ్య కాంగ్రెస్, బాపునగర్ గ్రామ సర్పంచ్ గా మాలోతు రామచందర్ కాంగ్రెస్, కాల్ నాయక్ తండ గ్రామ సర్పంచ్ గా లావుడియా తిరుపతి కాంగ్రెస్, సూర్యాపేట తండా గ్రామ సర్పంచ్ గా ధారావత్ ఈరమ్మ ఇండిపెండెంట్, తిమ్మరాయిని పహాడ్ గ్రామ సర్పంచ్ గా ధారావత్ రమేష్ బిఆర్ ఎస్, బోజేర్వు గ్రామ సర్పంచ్ గా కుసుమ సతీష్ కాంగ్రెస్, కోనాపురం గ్రామ సర్పంచ్ గా మైదం రాకేష్ కాంగ్రెస్, కంది గడ్డ తండ గ్రామ సర్పంచ్ గా సహదేవుడ జ్యోతి ఇండిపెండెంట్, జీడిగడ్డ తండ గ్రామ సర్పంచ్ గా బానోతు వినోద బిఆర్ఎస్, అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గా దార రంజిత్ కాంగ్రెస్, పత్తి నాయక్ తండ గ్రామ సర్పంచ్ గా జాటోతు పట్ని కాంగ్రెస్, అక్కడ చెడ గ్రామ సర్పంచ్ గా భూక్య బుజ్జి కాంగ్రెస్, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ గా చిలపాక అనిత బిఆర్ ఎస్, ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గా గూడ సంధ్య కాంగ్రెస్, ఎల్లయ్యగూడెం గ్రామ సర్పంచ్ గా జినుకల కనకమల్లు కాంగ్రెస్, గొల్లపల్లె గ్రామ సర్పంచ్ గా గుగులోతు నీల కాంగ్రెస్, లింగాపురం గ్రామ సర్పంచ్ గా పురం అనిత కాంగ్రెస్, పాపయ్యపేట గ్రామ సర్పంచ్ గా బుర్ర సుదర్శన్ గౌడ్ బిఆర్ఎస్, చెరువు కొమ్ము తండ గ్రామ సర్పంచ్ గా భూక్య మహబూబ్ సింగ్ కాంగ్రెస్, లింగగిరి గ్రామ సర్పంచ్ గా మెడబోయిన రజిత బిఆర్ ఎస్, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ గా కంది శ్వేత బిఆర్ఎస్, జల్లి గ్రామ సర్పంచ్ గా యాట సుధాకర్ బిఆర్ఎస్ లు ఎన్నికయ్యారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా



**మల్హర్ డిసెంబర్ 17(జనం సాక్షి) :** మూడో విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా బుధవారం జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12 మంది అభ్యర్థులు గెలుపొందారు. బిఆర్ఎస్ 2 స్వతంత్ర అభ్యర్థి ఒకరు సర్పంచులుగా గెలుపొందారు. చిన్నతూండ్ల సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం క్రాంతి ఏకగ్రీవం, దుబ్బపేట సర్పంచ్ గా భూక్య రవిందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పలపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి అబ్బనవేని లింగస్వామి గెలుపు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ తాడి చర్ల సర్పంచ్ గా బండి స్వామి కాంగ్రెస్ బారీ మెజారీటితో గెలుపొందారు.మల్లారం గ్రామ సర్పంచ్ గా మేకల రాజయ్య కాంగ్రెస్ గెలుపొందినారు. అన్సన్ పల్లి సర్పంచిగా గుగులోతు మంజూల జగన్ నాయక్ కాంగ్రెస్, మల్లంపల్లి సర్పంచ్ గా జాడి రాములు కాంగ్రెస్, ఎడ్లపల్లి సర్పంచ్ గా జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్, అడువాలపల్లి సర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర సారక్క, నాచారం గ్రామ సర్పంచ్ గా ఒర్రె మణెమ్మ, కాంగ్రెస్, కొయ్యూరు సర్పంచ్ గా కొండ రాజమ్మ కాంగ్రెస్, కొండంపేట సర్పంచ్ గా బెల్లంకొండ జోత్స్న, కాంగ్రెస్, రుద్రారం సర్పంచ్ చంద్ర గిరి సంపత్ కాంగ్రెస్ గెలుపు.పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నర్సింగరావు కాంగ్రెస్ గెలుపు.వళ్లెం కుంట సర్పంచ్ గా రజిత రమేష్ రెడ్డి గెలుపు కాగా మండల వ్యాప్తంగా 21547 ఓట్లు కాగా ఇందులో పోలైన ఓట్లు 18057. అందులో పురుషులు 8967, స్త్రీలు 9090, 80.98శాతం ఓటు శాతం నమోదు అయింది. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కొయ్యూరు పోలీసులు శాంతియుత వాతావరణంలో ఎన్నికల సజావుగా నిర్వహణకు మండల వ్యాప్తంగా భారీ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది.

## కాటారం మండలంలో కాంగ్రెస్ దే హవా

**కాటారం డిసెంబర్ 17 ( జనం సాక్షి ) :** మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కాటారం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవా కొనసాగింది. మండలంలో 24 గ్రామ పంచాయతీలో జరిగిన ఎన్నికల్లో అధిక మొత్తంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సొంత మండలంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గెలుపొందారు. మంత్రి స్వంత గ్రామం ధన్వాడలో చిటూరి మహేష్ కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గెలుపొందారు. అలాగే మేడిపల్లి గ్రామ సర్పంచ్ గా గడవేన పవిత్ర దేవేందర్ కాంగ్రెస్, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా కన్నీరు అరుణ ఇతరులు ఇబ్రహీంపల్లి గ్రామ సర్పంచ్ గా దెబ్బేట సరోజన కాంగ్రెస్ రెబల్, .మద్దుల పల్లి గ్రామ సర్పంచ్ గా రమేష్ కాంగ్రెస్, ,నస్తూరుపల్లి గ్రామ సర్పంచ్ గా రాధ కాంగ్రెస్, ఆదివారం పేట గ్రామ సర్పంచ్ గా ఓడేటి రంజిత్ కుమార్ ఇతరులు, గుమ్మళ్ళపల్లి గ్రామ సర్పంచ్ గా శరత్ కుమార్ కాంగ్రెస్, ఓడిపిలవంచ గ్రామ సర్పంచ్ గా నరివెద్ది మాధవి, బి ఆర్ ఎస్ , వీ ర వ్రా ర్ గ్రామ సర్పంచ్ గా గుంటి మదనక్క, టిఆర్ఎస్, జాదూరావ్ పేట గ్రామ సర్పంచ్ గా బండి సువర్ణ , బిజెపి గుండ్రాత్ పల్లి గ్రామ సర్పంచ్ గా తోటపల్లి సావిత్రి కాంగ్రెస్, దామెర కుంట కాంగ్రెస్ విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా కందికొండ రాజయ్య , బిఆర్ఎస్, .ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ గా రాజయ్య కాంగ్రెస్, గంగారం గ్రామ సర్పంచ్ గా బండం రాంరెడ్డి స్వతంత్ర , రేగులగూడెం శంకరం పల్లి గ్రామ సర్పంచ్ గా కిషన్ నాయక్ కాంగ్రెస్, ప్రతాపగిరి – ఊర వెంకటేశ్వరరావు , టిఆర్ఎస్ చిదినేపల్లి గ్రామ సర్పంచ్ గా బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఇతరులు గంగారం గ్రామ సర్పంచ్ గా బండం రాంరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పోలింగ్

**శాయంపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని 24 గ్రామాలలో మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. శాయంపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ సెంటర్ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సందర్శించారు. పోలింగ్ సెంటర్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శాయంపేట మండలంలో 33,557 ఓట్లు ఉండగా, 28,436 పోల్ అయ్యాయి అని మండల ఎన్నికల అధికారి తెలిపారు. మండలంలో పోలింగ్ శాతం 84. 74% పోలింగ్ అయిందని ఎన్నికల అధికారి తెలిపారు. శాయంపేట మండలంలో గెలుపొందిన అభ్యర్థులు వీరే

అప్పయ్యపల్లి – కౌడగాని సుప్రియ బిఆర్ఎస్, అరెపల్లి – దుర్నాల రమ కాంగ్రెస్, నర్సింహులపల్లి – గోనె నాగరాజు బిఆర్ఎస్, రాజుపల్లి – మల్సాని లక్ష్మణరావు కాంగ్రెస్, నూర్జహాన్ పల్లి – అల్లే రాజీరు కాంగ్రెస్, జోగంపల్లి – మారబోయిన ప్రభాకర్ కాంగ్రెస్, గంగిరేనిగూడెం – కత్తుల కుమారస్వామి కాంగ్రెస్, గట్లకనిపర్తి – వైనాల విజయ కాంగ్రెస్, కాట్రపల్లి – సదర్ లాల్ కాంగ్రెస్, సాధనపల్లి – మిట్టపల్లి సతీష్ కాంగ్రెస్, సూర్యానాయక్ తండా – లావుడ్య రమాదేవి బి ఆర్ఎస్, కొత్తగట్టు సింగారం – శివాజి కాంగ్రెస్, ప్రగతి సింగారం – మాదారపు సరోజన కాంగ్రెస్, మైలారం – నూనె దివ్య బిజెపి, వసంతాపూర్ – హింగే భాస్కర్ కాంగ్రెస్, నేరేడుపల్లి – మడికొండ ఇందిర కాంగ్రెస్, గోవిందాపూర్ – కట్టెల స్వాతి బి ఆర్ఎస్, హుస్సేన్ పల్లి – ఎడ్ల స్వరూప కాంగ్రెస్, శాయంపేట కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి చింతల ఉమారవిపాల్ కాంగ్రెస్ అభ్యర్థి బాసాని శాంతపై 1789 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. శాయంపేట ఉప సర్పంచ్ గా ధైనం పల్లి సుమన్ ఎన్నికయ్యారు.

## మూడో విడత పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకుల



**నర్సంపేట డిసెంబర్ 17 ( జనం సాక్షి) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ నిర్వహణలో భాగంగా బుధవారం ఎన్నికల సాధారణ అబ్జర్వర్ బాల మాయాదేవి వివిధ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. నెక్కొండ మండలంలోని సాయి రెడ్డిపల్లి, పత్తిపాక, అమీన్‌పేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అబ్జర్వర్ పోలింగ్ సరళిని పరిశీలించారు. చెన్నారావుపేట మండలంలోని తోపనగడ్డ తండా, లింగగిరి, జల్లి, తిమ్మరాయిని పహాడ్ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఖానాపూర్ మండలంలోని బుద్ధరావుపేట్, అశోక్‌నగర్ గ్రామాల్లో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. సందర్శనలో జీఎం ఇండస్ట్రియల్ నరసింహ మూర్తి ఉన్నారు.

## గురిజాల సర్పంచ్ గా బండారి చందర్ రావు గెలుపు..



**నర్సంపేట, డిసెంబర్ 17 (జనం సాక్షి):** నర్సంపేట మండలం మేజర్ గ్రామపంచాయతీ గురజాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన బండారి చందర్ రావు అధిక మెజార్టీతో గెలుపొందారు. గురిజాల గ్రామంలో12 వార్డులకు గాను 11 వార్డులను కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు గెలుపొందారు. ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు గ్రామస్తులు బారులు తీరి ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. గ్రామములో యువత మహిళలు వృద్ధులు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు వేశారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బండారి చంద్రరావు గ్రామాభివృద్ధి కోసం పాటుపడతానని గ్రామం ని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని చంద్రరావు వెల్లడించారు. గ్రామంలో రోడ్లతోపాటు గ్రామాభివృద్ధికి పాటుపడి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై గెలుపొందిన చందర్ రావు హామీ ఇచ్చారు.